

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 8 ఆగష్టు 2025 పేజీలు 8


## పేట చేనేత ను ఆదరించాలి

**- కలెక్టర్ పట్నాయక్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన నారాయణపేట చేనేత ఉత్పత్తులను ఆదరించాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నయక్ తెలిపారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో చేనేత జాళి శాఖా ఆధ్వర్యంలో చేనేత కార్మికులు చేనేత సహకార సంఘాల అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణ పేట చేనేత చీరలకు ప్రపం చంలో ఎంతో ప్రసిద్ధి చెందా యని తెలిపారు. చేనేత రంగాన్ని ఆదరించడానికి ప్రభుత్వం పూనుకున్నదని ప్రతి మగ్గాన్ని జియో ట్యాగ్ చేయించాలన్నారు. చేనేత రంగం ద్వారా అనేకమంది ఉపాధి పొందుతున్నారని వారికి ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. జిల్లాలో చేనేత కార్మికుల స్థితిగతులు మగ్గాలు వారి సమస్యలపై ప్రత్యేక అధికారిని నియమించి వాటి పరిష్కారానికి త్వరలో కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న చేనేత కార్మికుల సమస్యలపై ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానన్నారు. హౌసింగ్ స్కీమ్ ద్వారా వారి ఇళ్లకు సంబంధించిన సమస్యను పరిష్కరిస్తామన్నారు. జిల్లా నుండి ఇద్దరు చేనేత కార్మికులకు రాష్ట్రస్థాయిలో కోటకొండ చిన్న జట్రం కార్మికులకు ఎంపికైనందున శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామచందర్ మాట్లాడుతూ చేనేత ఉత్పత్తులను ఆదరించి వాటికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ చేనేతను ధరించి కార్మికులకు అండగా నిలవాలని తెలిపారు. చేనేత సొసైటీ కోటకొండ అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఎనిమిది వేల పెన్షన్ ఇస్తుంద ని తెలిపారు. 1961 నుండి గాంధీనగర్ సహకార కేంద్రం నడుస్తున్నదని తెలిపారు. ప్రతి మగ్గాన్ని జియో ట్యాగ్ చేయాలా కృషి చేయాలన్నా రు. ఈ సందర్భంగా చేనేత పొదుపు చేనేత భరోసా క్రింద రూ .25, 03, 200 లక్షల చెక్కును కలెక్టర్ అందజే శారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు గడప జ్ఞానదేవ్ సిల్క్ సంఘం అధ్యక్షుడు రమేష్ కళ్యాణి, విజయ్ కుమార్, డి బాబు ఏ. డి. హ్యాండ్లూమ్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందేలా నాణ్యమైన విద్యను అందించాలి. - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని జమ్మిచేడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని వసతులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు, ఏకరూప దుస్తులను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వారితో ఇంగ్లీషు పాఠ్యంలోని పేరాగ్రాఫ్‌ను చదివించారు. చాలా మంది విద్యార్థులు సరైన ప్రతిభ చూపలేక పోవడంతో, కలెక్టర్ అసంతృప్తి వ్యక్తపరిచారు. చదువులో వెనుక బడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, తెలుగుతో పాటు ఆంగ్ల భాషలో కూడా విద్యార్థులకు మంచి ప్రావీణ్యం కల్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల హాజరును సాంకేతికంగా పర్యవేక్షించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను నిత్యం వినియోగించాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు ధరించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తపరిచారు. విద్యార్థులందరూ విధిగా ప్రతిరోజు ఏకరూప దుస్తులను ధరించే విధంగా ఉపాధ్యాయులు చూడాలన్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ 10వ తరగతిలో ఉత్తమ ఫలితాల కోసం ఇప్పటినుండే కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. నిక్ వుయిచిచ్ లాంటి వారు శారీరక వికలాంగులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ దశలో కష్ట పడితేనే భవిష్యత్తులో పోటీ ప్రపంచంలో విజయం సాధించగలుగుతారు అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు జ్యోతి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు సమయపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**- భూభారతి సదస్సు దరఖాస్తుల పరిశీలన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆరోగ్య కేంద్రాలలోని విధుల నిర్వహణ వైద్య సిబ్బంది హాజరు సేవల నాణ్యత వంటి అంశాలను సమీక్షించారు. వైద్యులు సమయానికి విధుల్లో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరగాలంటే వైద్యులు నిర్లక్ష్యంగా కాకుండా సమయపాలన పాటించి క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆసుపత్రిలోని ఔషధ నిల్వలను ఈడిడి రిజిస్టర్‌ను పరిశీలించి ప్రసవాలపై ఆరా తీశారు. గర్భిణీల ఆరోగ్యాన్ని దృష్టిలోఉంచుకునిపౌష్టికాహారం వ్యాయామం వైద్య పరీక్షలపై సిబ్బంది అవగాహన కల్పించాలని చెప్పారు. గర్భిణుల ఎ.ఎన్.సి పరీక్షలు సకాలంలో నిర్వహించాలనీ సాధ్యమైన మేరకు సాధారణ ప్రసవాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జ్వరం జలుబు దగ్గు వంటిలక్షణాలతో వచ్చే రోగులందరికీ రక్తపరీక్షలు నిర్వహించాలని డెంగ్యూ మలేరియా వంటి వ్యాధుల నిర్ధారణకు అవసరమైన పరీక్షలపైనా దృష్టి సారించాలన్నారు. పాజిటివ్ రిపోర్టులు వచ్చినపుడు వాటిని నిర్ధారించేందుకు ఎలిజా పరీక్షల కోసం టి హబ్‌కు రక్త నమూనాలు పంపించాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు చికిత్స అందించేందుకు సంబంధిత ఔషధాలు వ్యాక్సిన్లు అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యంగా పాము కాటు కుక్క కాటు వంటి ప్రమాదాలకు సంబంధించి వ్యాక్సిన్లు క్రమంగా నిల్వలో ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. శుభ్రత డ్రగ్ స్టోర్ నిర్వహణ ఫైలింగ్ సిస్టమ్ రోగుల కోసం ఉండే ఏరియా వంటి విషయాలను పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలపై విశ్వాసం పెరగాలంటే ప్రతి ఆరోగ్య కేంద్రం బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారి పైన అయినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన భూభారతి సదస్సు దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలను క్షేత్రస్థాయి పరిశీలనతో పరిష్కారం చేయాలని అన్నారు. రెవెన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి దరఖాస్తు ను శాశ్వత పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. రెవెన్యూ అధికారులు రైతుల భూ సమస్యలపై తక్షణ స్పందన అవసరమన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రేషన్ కార్డులకు వచ్చే దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించానన్నారు. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచ రాదని అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా రోజువారీగా పరిశీ లన పర్యవేక్షిస్తూ వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని రెవెన్యూ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మురళీమోహన్ డాక్టర్ శాంతాబాయి సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ డిఈ

**- కాంట్రాక్టర్ నుండి 11000 తీసుకుంటూ పట్టుబడిన అధికారి**



**ఐజ మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లాలో హడలెత్తుతున్న అధికారులు అలంపూర్: ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అవినీతి అధికారుల బర్ధం పడుతున్న ఏసీబీ అధికారులు వివిధ పనులకు లంజలు అడుగుతూ పట్టుబడుతున్న అధికారులపై ఏసీబీ అధికారులు వాళ్ల గుండెలలో రైలు పట్టాల మాదిరి బింబలెత్తిస్తున్నారు. గురువారం రోజు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లోని ఇరిగేషన్ డి ఈ. అలంపూర్ లోని జోగులాంబ వాగులో 4 లక్షల రూపాయలు చేసిన పనులకు 12 వేల రూపాయలు డిమాండ్ చేయడంతో కాంట్రాక్టర్ 11 వేలకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. చేసిన పనులలో నష్టం వచ్చిందని కాంట్రాక్టర్ సంబంధిత డి ఈ శ్రీకాంత్ నాయుడు కి వేడుకున్న సష్యమిర అనడంతో 12000 ఇవ్వాలని డిమాండ్ చేయడంతో చేసేది ఏమీ లేక 11 వేలకు ఒప్పందం చేసుకొని ఏసీబీ అధికారులను ఆశ్రయించడం జరిగింది. గురువారం రోజు ఏసీబీ అధికారులు ఇరిగేషన్ డి ఈ శ్రీకాంత్ నాయుడుకి 11000 రూపాయలు ఇస్తుండగా రెడ్డి హ్యాండ్ గా పట్టుకొని అరెస్టు చేశారు. పట్టుబడిన ఇరిగేషన్ డి ఈ శ్రీకాంత్ నాయుడు ను అరెస్టు చేసి ఏసీబీ కోర్టు హాజరు పరుస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

## వివాహిత మహిళ, ముగ్గురు పిల్లలు అదృశ్యం





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** వివాహిత మహిళ, ముగ్గురు పిల్లలతో కలిసి అదృశ్యమైన సంఘటన బుధవారం ఉంద్యాల గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై రామ్ లాల్ నాయక్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని ఉంద్యాల గ్రామానికి చెందిన బోయ నాగ ముని తో పూజకు సుమారు 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది .వీరికి ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు.వీరి మధ్య కుటుంబ కలహాలతో గొడవ పడుతుండడంతో గ్రామస్తులు ఇరువురిని సముదాయించి వారి మధ్య గొడవను సద్దుమణిగించారు.మరల బుధవారం రోజు భార్య భర్తల మధ్య గొడవ జరగడంతో పూజ తమ ముగ్గురు పిల్లలతో కలిసి కుటుంబంలో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిందని భర్త నాగ ముని గురువారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు.భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటము ఆగదు.



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రం లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేంతవరకు పోరాటం ఆగదని కొడంగల్ బీసీ సంఘం నాయకులు మన్నె బస్వరాజ్ యాదవ్,యాదగిరి పటేల్,వెంకటయ్య, సత్యపాల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర రెండు రోజులపాటు ధర్నా కార్యక్రమంలో గురువారం నాడు పాల్గొని రాష్ట్రపతి భవన్ కు బీసీ సంఘ నాయకులతో కలిసి వెళ్లారు.ఈసందర్బంగా వారు రాష్ట్రపతి భవన్ దగ్గర మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లతో పాటు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని అదేవిధంగా చట్టసభలలో మహిళా బిల్లు ఆమోదించినందున మహిళా బిల్లులో కూడా ఓబీసీ లకు రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును వెంటనే ప్రధాని నరేంద్ర మోది ప్రభుత్వం రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి రాష్ట్రపతి ఆమోదం పొందేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు లేవు కనీసం స్థానిక సంస్థల్లోనైనా రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తుంటే తెలంగాణ రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు రిజర్వేషన్ల మనకు అడ్డుపడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేంతవరకు కేంద్ర ప్రభుత్వంపై పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ తాలూకా బీసీ సంఘం నాయకులు కుర్మాని కృష్ణ, మన్సూర్, కొను మూల రాజు, కాశి యాదవ్,లాలీ గోపాల్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహం ముందు నేత కార్మికుల నిరసన

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** చేనేత జాతీయ దినోత్సవం రోజు గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో డిమాండ్ పరిష్కరించాలని కోరుతూ చేనేత కార్మికులు గాంధీనగర్ లోని గాంధీ విగ్రహం ముందు నిరసన తెలిపారు. అలాగే చేనేత కార్మికుల చేనేత సంబరాల దగ్గర నినాదాలతో మాకు చేనేత సొసైటీలో సభ్యత్వం కల్పించాలని, గాంధీనగర్ ఇండ్లను రిజిస్ట్రే షన్ చేసి ఇవ్వాలని ఆందోళన చేపట్టారు.అంతకు ముందు పట్టణంలో గాంధీనగర్ చేనేత కార్మికులు, చేనేత కార్మిక సంఘం నాయకులు, సిపిఐఎంఎల్ మాస్ లైన్ నాయకులు, టౌన్ లో ర్యాలీ నిర్వహించారు.

## జిల్లా మొదటి బహుమతి సాధించిన బాలురు ఉన్నత పాఠశాల విద్యార్థిని



**ధన్వాడ మేజర్ న్యూస్ :** చేనేత మరియు వస్త్ర పరిశ్రమ తెలంగాణ శాఖ వారు నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ధన్వాడకు చెందిన 10వ తరగతి విద్యార్థిని కుమారి ప్రణీత జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుపొందడం జరిగింది. గురువారం జరిగినటువంటి ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా మొదటి బహుమతి అందుకోవడం జరిగింది. ఈ విద్యార్థినికి మెంటరుగా కే అశోక్ కుమార్ ఎస్.ఎ. సోషల్ స్టడీస్ వ్యవహరించడం జరిగింది .పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహ చారి మరియు ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.

## సర్కార్ బడిలో రక్షాబంధన్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సి ప్రాథమిక పాఠశాలలో గురువారం నీకు నేను రక్ష నాకు నువ్వు రక్ష అంటూ ఘనంగా రక్షాబంధన్ సంబరాలు జరుపుకున్నారు. ఆనంతరం విద్యార్థులు ఒకరికొకరు రాఖీ కట్టుకున్ని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రక్షాబంధన్ ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించి స్నేహ భావంతో కలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, ఉపాధ్యాయులు అనిత,అమృత, సుప్రజా, మాధవి లత, ప్రియాంక, అశోక్, ఆశా కార్యకర్త శృతి , విద్యార్థులు పాల్గొన్నారు.

### పండగ సాయన్న జయంతిని విజయవంతం చేద్దాం..



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ రాబిన్ హుడ్ గా ప్రసిద్ధి గాంచిన పండగ సాయన్న జయంతి వేడుకలను విజయంతం చేయాలని కోస్గి మండల ముదిరాజ్ సంఘం నాయకులు వేణుగోపాల్,మాస్టర్ శ్రీనివాస్,వలుపలి వెంకటయ్య,కోటగడ్డ వెంకటయ్య,బీడీల శ్రీకాంత్ లు అన్నారు.గురువారం ముదిరాజ్ సంఘం నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రజా వీరుడు తెలంగాణ రాబిన్ హుడ్ గా పేరుగాంచిన పండుగ సాయన్న జయంతి వేడుకలను జయప్రదం చేయాలని కోరారు. కోస్గి పట్టణంలోని శివాజీ చౌరస్తాలో ఆయన జయంతి సందర్భంగా ప్రతి ఒక్క ముదిరాజ్ సంఘం యువకులు,పెద్దలు కార్యక్రమానికి హాజరుకాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు హనుమంతు,డి జే నాగరాజు,సామల రాము ,వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వస్తున్న నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాయంలోని జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ధరూర్ మండలం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీలో నిలవడానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు సన్నద్ధం కావాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి,ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, మండలాల ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు, నాయకులు మల్దకల్, జగదీష్,వీరేష్, రాము, శివన్న, స్వామి, ఊరబావి రాములు,గోవిందు, జమ్మన్న,రామకృష్ణ, పాల్గొన్నారు.

## రాఖీ పండుగ సంబరాలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ఖాన్ దోడ్డి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర ఆధ్వర్యంలో గురువారం ఆహ్లాదకర వాతావరణంలో నీకు నేను రక్ష నాకు నువ్వు రక్ష అనే నినాదంతో రక్షాబంధన్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఆనంతరం విద్యార్థులు ఒకరికొకరు రాఖీ కట్టుకున్ని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాఖీ పండుగ ప్రతి విద్యార్థి తమ తోటి స్నేహితులతో సఖ్యతగా మెలుగుతూ చదువుల్లో ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకుంటూ దోహదపడుతుందన్నారు. అదేవిధంగా మిత్రుల మధ్య స్నేహాన్ని పెంపొందించేందుకు తోడ్పడుతుందన్ని రక్షాబంధన్ ప్రాముఖ్యత విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర, ఉపాధ్యాయులు మోహన్ ,విద్యార్థులు పాల్గొన్నారు.



**మద్దూర్ మేజర్ న్యూస్:** నాకు నీవు రక్ష నీకు నేను రక్ష అంటూ మద్దూర్ మండల పరిధిలోని రెనివట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీ లు కట్టారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజు నాయక్ మాట్లాడుతూ రక్ష బంధన్ అనే కార్యక్రమం అనాదిగా వస్తున్న ఆచారం అని దానిని పాటించాలని, మనకు రాఖీ కట్టిన వారిని తోబుట్టువులగా చూసుకొని వారికి అన్నివేళలా అండగా ఉండాలని,మన సహచరులకు ఏ ఆపద వచ్చిన వారికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం వీరయ్య,బ్రహ్మయ్య, సాయి కుమార్,భాను ప్రకాష్,రాజేష్,సలాఉద్దీన్, విద్యార్థులు, పాల్గొన్నారు.

### బడిలో రక్షాబంధన్ వేడుకలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డీ.శేఖర్ అధ్వర్యంలో సాముహిక రక్షాబంధన్ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఆనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయు బృందం ఒకరికొకరు రాఖీ కట్టుకున్ని శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారత దేశం సంస్కృతి, సాంప్రదాయాలు, ప్రేమానురాగాలకు నిలయం అన్నారు. అదేవిధంగా రాఖీ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనమంతా దేశానికి రక్ష అంటు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డీ శేఖర్, ఉపాధ్యాయులు భారతి,రవి కుమార్, ఆస్మా నిషాత్, జ్యోతి, పాఠశాల సిబ్బంది సోఫి,శివమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముప్పై పడకలకు పోటెత్తుతున్న రోగులు



**మద్దూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని 30 పడకల ఆస్పత్రిలో రోజు రోజుకు ఓ పి పెరుగుతున్నది. వర్షాకాలం నేపథ్యం లో మండల కేంద్రం లోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో వైరల్ ఫీవర్ల కేసులు గురువారం సంత రోజు కావడం తో పలు కేసులకు చెందిన సుమారు 400 వరకు జనాలు వచ్చారు. ఓ పీ ఎక్కువగా ఉండడం తో ఉన్న 30 బెడ్లకు గాను నర్సులు బెడ్ కు నలుగురు లేదా ఐదు గురు పెషేంట్ల ను సెట్ చేసి ట్రీట్ మెంట్ చేస్తున్నారు.వారికి అస్వస్థ ఐతే కింద పడుకో బెట్టే పరిస్థితి ఉంది.దీంతో రోగులు ప్రయివేట్ కు పరుగులు తీస్తున్నారు. ఉన్న నలుగురు డాక్టర్లలో మధ్యాహ్నం వరకు ముగ్గురు అనంతరం ఒక డాక్టర్ చూస్తున్నారు.రాత్రి డ్యూటీ డాక్టర్ అసలే లేదు. ఉన్న పెషేంట్ల కు ఏదైనా మెరుగైన వైద్యం కావాలన్నా ఎమర్జెన్సీ కేసులు వచ్చినా ఎలా అని పెషేంట్ల కుటుంభ సభ్యులు నర్సులను ప్రశ్నిస్తున్నారు.నారాయణపేట కో, మహబూబ్ నగర్ జిల్లా కు పరుగులు పెట్టాల్సిందేనా అని రోగులు మండిపడుతున్నారు. ప్రభుత్వం డాక్టర్లు, నర్సులను పెంచి అదనపు గదులను, బెడ్స్ ను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని , రోగులు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ లో రక్షాబంధన్ వేడుకలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఘనంగారక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులచే పోలీసులకు ,ఎంపీడీవో ,ఎమ్మార్వో, పోస్టుమాస్టర్ లకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు విద్యార్థులను బాగా చదువుకొని,తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచిస్తూ ఆశీర్వదించారు.ఇట్టి కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు స్టాప్ సెక్రెటరీ శంభు లింగం, శ్రీనివాసరెడ్డి ,పిడి రత్నం ,పి ఈ టి రమేష్ , కనకప్ప , అమృత్,తిప్పన్న , తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చౌడూర్ గ్రామానికి చెందిన బిజ్జల శ్రీనివాసులు,బిజ్జల రవి,బిజ్జల మధు,బిజ్జల కృష్ణయ్య,భామిని శ్రీనివాస్,భామిని బాల్ రాజ్,భామిని జనార్దన్,భామిని ఓంనాథ్ అనే వ్యక్తులు గురువారం రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆశ్రయించి,గ్రామ పరిధిలోని సర్వే నెం.341లో 6ఎకరాల భూమిని, గత(50), 1975సంవత్సరం నుండి కాస్తు చేస్తున్నామని, గత సంవత్సరం నుండి కొందరు వ్యక్తులు,ఈ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి,భయభ్రాంతులకు గురిచేస్తూ,భూమిని కబ్జా చేయుటకు ప్రయత్నిస్తున్నారని,వారి నుండి రక్షణ కల్పించాలని మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## నవాబుపేటలో దంచి కొట్టిన వాన

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** గురువారం సాయంత్రం 4గంటల నుంచి7గంటల మండల కేంద్రంలో భారీ వర్షం కురిసింది.దీంతో పాఠశాల,కళాశాల విద్యార్థులు వర్షంలో తడుస్తూ ఇల్లు చేరారు.

## అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు. - జిల్లాకలెక్టర్ బాధావత్ సంతోష్



**వంగూరు మేజర్ న్యూస్ :** అభివృద్ధి పనుల్లో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఆయన గురువారం మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి అదనపు కలెక్టర్ దేవ సహాయం అధికారులతో కలిసి అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలోపరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సంబంధిత అధికారులు ప్రజలతో మమేకమై గ్రామ సభ నిర్వహించి గ్రామంలోని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్ల విస్తరణ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సెంట్రల్ లైటింగు మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలనిఆదేశించారు. అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవనిహెచ్చరించారు. గ్రామస్తుల అవసరాలను పరిగణలోకి తీసుకొని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. అర్హులకు కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి ముఖ్యమైన పథకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఏ చిన్న ఓబులేష్ ఆర్డీవో జనార్దన్ రెడ్డి డిపిఓ శ్రీరాములు పి ఆర్ ఈ ఈ విజయ్ డి ఈ చంద్రకళ ఏ ఈ మణిపాల్ మిషన్ భగీరథ ఈఈ సుధాకర్ సింగ్ తహసిల్దార్ మురళీ మోహన్ ఎంపీడీవో బ్రహ్మాచారిజిల్లా అధికారులు మండల అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిఎం కు వినతిపత్రం అందజేసిన ఐక్యవేదిక సభ్యులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల సౌకర్యార్థం హాస్టల్ల, కాలేజీల నుండి బస్సు సౌకర్యం కల్పించాలనీ. విద్యార్థులను సకాలంలో పాఠశాలలకు కళాశాలలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలనీ ఆర్టీసీ డిఎంకు వినతిపత్రం సమర్పించిన అఖిలపక్ష ఐక్యవేదిక సభ్యులు ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా కేంద్రంలో పలు ప్రభుత్వ కాలేజీ, పాఠశాలలకు హాస్టల్ లు దూరంగా ఉండడంతో ,విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే సమయం తక్కువగా ఉండడంతో ఆ దూరం నడవలేక లేటుగా వెళ్లి ప్రతిరోజు అధ్యాపకులచే తన్నులు తింటూ చదువు చదవలేక, సకాలంలో పోలేక వారి చదువులకు ఆటంకం కలుగుతుందని వెంటనే సంబంధిత అధికారులు కల్పించుకొని జిల్లా కేంద్రంలో ఉన్న దూర ప్రాంతాలకు హాస్టల్ నుండి బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థుల సకాలంలో స్కూల్లకు కాలేజిలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు,కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, కృష్ణయ్య, నాగరాజు, రామస్వామి, కురుమూర్తి పాల్గొన్నారు.

## నూతన విద్యార్థులకు స్వాగత వేడుక. ఫ్రెషర్స్ డే సంబరాలు



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** తెలంగాణ మోడల్ కళాశాల పెబ్బేరులో గురువారం ఫ్రెషర్స్ డే స్వాగత వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇంటర్మీడియట్ విద్యార్థులు బాగా కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణతను సాధించాలని గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు తీసుకొచ్చి మోడల్ కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన జిసిడిఓ శుభలక్ష్మి మాట్లాడుతూ...కళాశాల అమ్మాయిలు క్రమశిక్షణను పాటిస్తూ చదువుకోవాలని నైతిక విలువలను పాటించాలని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ తూర్పింటి నరేష్ కుమార్ మాట్లాడుతూ... ఇంటర్ చదువు విద్యార్థి జీవితంలో కీలకమైనది. భావి భవిష్యత్తుకు బీజం ఇక్కడే పడుతుంది కాబట్టి స్వీయ క్రమశిక్షణతో కటోర శ్రమ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చిన్న గోపాల్,అధ్యాపక బృందం. చిన్నయ్య. డాక్టర్ బుచ్చయ్య. మంగమ్మ. మూసిన్. రమేష్. గంగాధర్. నరసింహులు. సుమిత్ర నాగమణి ఆఫీస్. హేమలత. అంజనీదేవి. సాహిత్య. స్వాతి. పాల్గొన్నారు.

## ఐజ ఇంచార్జి తాహసిల్దారుగా ధరణిషా

**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ ఐజ నూతన ఇంచార్జ్ తాసిల్దారుగా ధరణిషా గురువారం రోజు బాధ్యతలు స్వీకరించారు, అనంతరం ఆమె మాట్లాడుతూ ఇదివరకు తాసిల్దార్ గా ఉన్న ఎన్.జ్యోతి తాసిల్దార్ వారు ఆమె కూతురు పెళ్లి పనుల విషయమై ఈనెల 20వ తేదీ వరకు సెలవు పై వెళ్లారు కాబట్టి ప్రభుత్వం ప్రజలకు సేవ నిమిత్తమై విధులలో భాగంగా ఇంచార్జ్ బాధ్యతలతో ఈనెల 20 వరకు ఇన్చార్జి తహసిల్దార్ గా కొనసాగుతారని అన్నారు.

# చేనేత దుస్తులు ధరిద్దాం - చేనేత కార్మికులను కాపాడుదాం

### - జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్






**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్ నందు జిల్లా చేనేత సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ హాజరయ్యారు. ముందుగా పాత బస్టాండ్ నుండి ర్యాలీ కి జెండా ఊపి ప్రారంభించిన అనంత ఫంక్షన్ హాల్ వరకు ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ చేనేత కార్మికులు కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. చేనేత కార్మికులు నిర్వహించిన స్టాల్స్ ను ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ సందర్శించారు.

సీనియర్ చేనేత కార్మికులను ఎమ్మెల్యే శాలువా ప్రశంసా పత్రం మెమొంటోతో ఘనంగా సత్కరించారు. జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా చేనేత వస్త్రలతో వివిధ కళాశాల విద్యార్థి విద్యార్థి ఫ్యాషన్ షో నిర్వహించారు. అదేవిధంగా ఫ్యాషన్ షో లో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా బహుమతులను అందజేశారు. జాతీయ చేనేత దినోత్సవ పురస్కరించుకొని వివిధ పాఠశాల లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు గెలుపొందిన వారికి ఎమ్మెల్యే చేతుల మీద ప్రశంసా పత్రం , మెమొంటో తో అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత కార్మికులందరికీ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్రంలో గద్వాల చేనేత కార్మికులకు పుట్టినిల్లు గద్వాల పేరు ప్రసిద్ధి చెందినది చేనేత కార్మికులచే గద్వాల అంటే చేనేత చీరలకు ప్రసిద్ధి చెందినదని ఎంతో ప్రాధాన్యత దక్కిందని తెలిపారు. ఏళ్ళుగా చేనేత కార్మికులు చేనేత వస్త్రాలను తయారు చేస్తూ చీరలను తయారు చేస్తూ వాటి తో ఎన్నో మంది వారి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతి దేవస్థానం కు బ్రహ్మోత్సవాల సందర్భంగా గద్వాల చేనేత కార్మికులకు నుండే పట్టు వస్త్రాలను సమర్పించడం జరుగుతుంది తెలిపారు. గద్వాల నుండి ఢిల్లీలో నరేంద్ర మోడీ చేతుల మీదుగా నలుగురు చేనేత కార్మికులు ప్రశంసా పత్రము మెమొంటో ను అందుకోవడం జరుగుతుంది ఈ సందర్భంగా హార్థిక శుభాకాంక్షలు. అదేవిధంగా కేంద్ర మంత్రి చేనేత కార్మికుల శాఖ మంత్రి చే గద్వాల చెందిన ఇద్దరితో వీడియో కాన్ఫరెన్స్ మాట్లాడి గద్వాల చేనేత కార్మికుల సమస్యల గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. గద్వాల ప్రాంతానికి ఎంతో ప్రసిద్ధి చెందినది చేనేత చీరలు చీరలు అంటే గద్వాల గద్వాల అంటే చేనేత చీరలుగా ప్రపంచా వ్యాప్తంగా గుర్తింపు రావడం జరిగింది. రైతులు సీడ్ పత్తి ఏ విధంగా గుర్తింపు వచ్చిందో చేనేత కార్మికులు చీరలు కూడ ఎంతో ప్రసిద్ధి చెందినదని అని పేర్కొన్నారు.



అధికారులు ప్రభుత్వపరంగా చేనేత కార్మికుల వాటికి గద్వాలకు ప్రాధాన్యత తగ్గించడం జరుగుతుంది. దీనివల్ల గద్వాల లోని చేనేత కార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం సాధ్యం కావడం లేదు. అధికారులు ఇతర జిల్లాల పైన ప్రేమ చుట్టూ గద్వాల పైన సవతి ప్రేమ చూపడం సరైన పద్ధతి కాదు గద్వాల ప్రాంతంలోని కూడా చేనేత కార్మికులను ప్రోత్సహించాలి జియో ట్యాగ్లను పెంచాలి అదేవిధంగా ప్రభుత్వం సంబంధించిన అనేకమైన సంక్షేమ పథకాలలో గద్వాల చేనేత కార్మికులకు ప్రాధాన్యత కల్పించాలని సభాముఖంగా కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల అంటే చేనేత కార్మికుల చే ప్రసిద్ధి చెందిన పట్టు చీరల పేరుగా గుర్తింపు పొందడం జరిగింది. నేను గద్వాలకు వచ్చిన వెంటనే కర్ణాటక ,మహారాష్ట్ర వంటి ప్రాంతాలలోని మా బంధువులు గద్వాల పట్టు చీరలకు ప్రసిద్ధి అని తెలపడం వారికి చీరలను కనుక గా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, జి వేణుగోపాల, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు పూడూరు కృష్ణ, శ్రీను ముదిరాజ్, శ్రీమన్నారాయణ, పావని విజయ్ బంగి సుదర్శన్, నాయకులు కురుమన్న గంట రమేష్, మధు రామాంజనేయులు, నాగేంద్ర యాదవ్ దౌలన్న లక్ష్మన్న, కొత్త గణేష్, శ్రీనివాస్ యాదవ్ మోబిన్, అన్వర్, కిరణ్ , వీరేష్, గువ్వల గోపాల్, మోహన్ యాదవ్ మొయినుద్దీన్ పరశురాముడు, దౌవన్న, చేనేత కార్మిక సంఘం నాయకులు రామలింగేశ్వర, అక్కల శ్రీనివాసులు, మంత్రి శ్రీనివాసులు, శాంతారాజ్, ధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత ఏర్పడకుండ నిల్వలపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ఐడిఓసీ కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ శాఖ అధికారులతో ఎరువుల నిల్వలు, అవసరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో యూరియా, డీఏపీ, పొటాష్,కంప్లెక్స్ వంటి అవసరమైన ఎరువులు రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమయానికి ఎరువులు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు తమ అవసరాలకు మించకుండ యూరియా కొనుగోలు చేసే విధంగా చూడాలని, కేవలం పంటలకు మాత్రమే ఉపయోగించాలని సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు ఎరువుల దుకాణాలను తప్పనిసరిగా సందర్శించి, యూరియా స్టాక్ ను పర్యవేక్షించాలని ఆదేశించారు. సహాయ వ్యవసాయ అధికారులు ఎరువుల నిల్వల లభ్యతను ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖాధికారులు రైతులకు అన్ని వేళలా అందుబాటులో ఉండి వారికి అవసరమైన సలహాలు, సూచనలు అందజేస్తు ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఏడీఏ సంగీతలక్ష్మి, జిల్లా కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాసులు, మండల వ్యవసాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి.




**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు ఏ. వెంకటస్వామి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ దగ్గర ఏర్పాటు చేసిన పట్టణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దశాబ్దాలుగా పుర ప్రజలకు సేవలు చేస్తున్న మున్సిపల్ వర్కర్లను పర్మినెంట్ చేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడం తగదన్నారు. మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, పర్మనెంట్ చేసేదాకా కనీసం వేతనం 26వేలు అమలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేయకుండా ప్రభుత్వం కార్మికులను శ్రమదోపిడి చేస్తున్నదని విమర్శించారు.మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తున్నదని విమర్శించారు. అనంతరం పట్టణ మున్సిపల్ గౌరవాధ్యక్షుడుగా ఉప్పేర్ నరసింహ,అధ్యక్ష కార్యదర్శులుగా శివ.రవి ఉపాధ్యక్షులుగా లతో నూతన పట్టణ కమిటీని 11మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఘట్టన్న కోశాధికారి మహేష్ కుమార్ సువార్తమ్మ, యశోదమ్మ తిరుపతమ్మ కార్మికులు రాజు అబ్బులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వామివారి పందిరి కార్యక్రమం.



**ఐజ మేజర్ న్యూస్ :** అలంపూర్ తాలూకా ఐజపట్టణం లో శ్రావణమాసం సందర్భంగా, శ్రీ కట్ట కింద తిమ్మప్ప స్వామి ఆలయం జాతర మరియు రథోత్సవంలో భాగంగా గురువారం కార్యక్రమాలు మొదలైనవి. గురువారంరోజు శాస్త్రోక్తంగా స్వామివారి పందిరి కార్యక్రమ%శీ% భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని పుట్టమన్ను, పవిత్ర జలాలతో పూజించి పుట్టమన్ను తెచ్చి, పందిరికి అలంకరించి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి పవిత్ర జలాలతో అభిషేకం, పూజ మహా మంగళారతి కార్యక్రమాలతో, స్వామివారిని భజనల తో కీర్తనలతో మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసం సందర్భంగా, జాతర మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం ఆ నవయితీ. శనివారం రోజు రథోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## లిటిల్ బర్డ్స్ పాఠశాల విద్యార్థికి పారా స్పోర్ట్స్ లో రాష్ట్రస్థాయిలో బంగారు పథకాలు.



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** తెలంగాణ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన వికలాంగుల రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో పెద్దకొత్తపల్లి లిటిల్ బర్డ్స్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి గోపాల లోకేష్ జావలిన్ త్రో, షార్ట్ పుట్ విభాగాలలో బంగారు పథకాల సాధించి మండల ప్రజల అభినందనలు అందుకున్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం అతనిని ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లోకేష్ భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ పారా ఒలింపిక్స్ వేదికపై మెరిసే రోజు దరిచేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లోకేష్ ను పాఠశాల విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని క్రీడలలో రాణించాలని సూచించారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలను అలవాటు చేసుకోవాలని తెలిపారు. లిటిల్ బర్డ్స్ పాఠశాలలో చదవడం తన అదృష్టంగా భావిస్తున్నానని లోకేష్ తెలిపారు. లోకేష్ సాధించిన విజయాలను చూసి పాఠశాల యాజమాన్యం, టీచర్లు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రఘుపతి రెడ్డి, ప్రిన్సిపల్ నరసింహ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని లోకేష్‌ను ఆశీర్వదించారు.

## ప్రతి విద్యార్థికి డీ వామింగ్ చేయాలి: ఎంఈఓ శ్రీనివాసరెడ్డి



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి డీ వామింగ్ చేయడం తప్పనిసరి అని మండల విద్యాధికారి ఎంఈఓ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమీక్ష సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి, నులిపురుగులు , హుక్ వార్మ్ వంటి కీటకాల కారణంగా వచ్చే అనారోగ్యాలను నివారించేందుకు డీ వామింగ్ ట్యాబ్లెట్లు ఇవ్వడం ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వం అందజేసిన మందులను నిర్దిష్ట గడువులో అందరికీ పంపిణీ చేసి, వాడకంపై పర్యవేక్షణ చేయాలని ఆయన ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కంప్యూటర్ ఆపరేటర్ శివలింగం, సి ఆర్ పి ఈశ్వర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జీవన విలువల రక్షణకై తీసుకునే సంకల్పమే రక్షాబంధన్



**లింగాల, మేజర్ న్యూస్:** జీవన విలువలను రక్షించుకోవడానికి సంకల్పం తీసుకునే పండుగే రక్షాబంధన్ అని మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గువ్వని నవీన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిజెపి ఆధ్వర్యంలో ముందస్తుగా రాఖీ పండుగను నిర్వహించారు. విద్యార్థులచే పరస్పరం రాఖీలను కట్టించి నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనిద్దరం దేశానికి ,ధర్మానికి రక్ష అని ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న చెల్లెలు, అక్క తమ్ముళ్ల ప్రేమానురాగాలకు ప్రత్యేకతగా జరుపుకునే రాఖీ పండుగ ఆధునిక కాలంలో కూడా ఈ పండుగ సమానత్వం, ఐకమత్యం, రక్షణ, ప్రేమానురాగాలకు, దేశ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిందన్నారు. రక్షాబంధనం అంటే రక్షణ కోసం బంధం అని అన్నారు. విద్యార్థులు, యువత చక్కని క్రమశిక్షణ అలవర్చుకొని మనం ఈ జాతి సమైక్యతకు, సమగ్రతకు, కుటుంబ వ్యవస్థకు, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, దేశ సరిహద్దుల్లో సైన్యానికి మద్దతునిస్తూ విజ్ఞాన ప్రపంచం, ప్రగతి పథంలోకి భారతదేశను నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మహేష్, శ్రీకాంత్ ,సాయి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి మందిరంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని భగవాన్ శ్రీ సత్య సాయిబాబా మందిరంలో శ్రీ విశ్వ వాసనామ సంవత్సరం శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా ఈనెల 9న శుక్రవారం నాడు ఉదయం పదిన్నర గంటలకు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు మహిళా భక్తులచే నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్ తెలిపారు. వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా, సామూహిక వరలక్ష్మి వ్రతాలలో పాల్గొన్న ప్రతి మహిళ భక్తురాలుచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మందిరంలో వ్రతం చేసుకునే మహిళలకు వ్యక్తిగత వ్రతపీఠను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వ్రతం అనంతరం వేదమూర్తులైనా బ్రాహ్మణులచే సామూహిక వేద ఆశీర్వచనం, అనంతరం తీర్థ ప్రసాదాలతో పాటు సామూహిక భోజనాలు ఉన్నట్లు తెలిపారు. భక్తులు మరిన్ని వివరాలకు 9441303182 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**-కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లాలో ఆగస్టు 11న, 15వ రౌండ్ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులకు డిస్టిక్ టాస్క్ ఫోర్స్ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగుల సంక్రమణ వల్ల విద్యార్థుల్లో పోషకాహార లోపం, రక్తహీనత, శారీరిక మరియు మానసిక ఎదుగుదలలో లోపాలు, తరచుగా అనారోగ్యానికి గురి కావడం వల్ల వారు తరచుగా గైర్హాజరు కావడం, చదువుపై దుష్ప్రభావం చూపుతోందని, కావున జాతీయ నులిపురుగుల నిర్మూలన దిన కార్యచరణ ప్రణాళిక పటిష్టంగా అమలు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు అందజేశారు. ఆగస్టు 11న 1- 19 వయస్సు 2,03,259 పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు వేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని 1191 అంగన్వాడీ కేంద్రాలలో, 1147 ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రవేట్ పాఠశాలలు మరియు కళాశాలలో నిర్వహించనున్నారు. ఆగస్టు 11న గైరహాజరైన విద్యార్థులకు 18 తారీకు రోజు ఆల్బెండజోల్ మాత్ర వేయాలి. 1-2 సంవత్సరాల పిల్లలకు ఆల్బమ్ డిజిల్ 400ఎంజి సగం మాత్ర,2-19 సంవత్సరాల వారికి ఆల్బెండజోల్ 400 ఎం జి ఒక మాత్ర తర్వాత వేయాలి. ఆల్బెండజోల్ మాత్రల వలన ఎటువంటి దుష్ప్రభావాలు కలుగవని, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ గారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవికుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి రాజేశ్వరి మరియు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆగస్ట్ 15 న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి,



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఆగస్ట్ 15న జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం మరియు వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ఏర్పాట్లను సమీక్షించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ %ొా%.. జిల్లాలోని అధికారులందరి సహకారంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి విజయవంతమయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో యథావిధిగా జెండావందనం నిర్వహిస్తామని, ప్రధాన కార్యక్రమం నాగర్‌కర్నూల్ పట్టణంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహిస్తామని తెలిపారు. వేదిక, %ఎ.×ూ%లు, అధికారులు, మీడియా, ఇతరుల కోసం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, పరేడ్ మైదానంలో త్రాగునీరు, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్య అతిథి ప్రసంగం కోసం ఆయా శాఖల అభివృద్ధిపై ప్రగతి నివేదికలు జిల్లా ప్రణాళిక అధికారికి పంపించాలని అధికారుల కు సూచించారువ్యవసాయ, ఉద్యాన, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, విద్యాశాఖలు, తమ తమ శాఖల ప్రగతిని ప్రతిబింబించే స్టాల్స్ ఏర్పాటు చేయాలని పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి.ఈ.ఓ.కు సూచనలు ఇచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వచ్చే అతిథి ప్రసంగించే చోటుతో పాటు వేదిక వద్ద రంగురంగుల పూలతో అలంకరించాలని ఉద్యానవన శాఖ అధికారులకు తెలిపారు. కార్యక్రమానికి హాజరయ్యే అతిథితో పాటు అందరికీ వినిపించేలా మైక్, సౌండ్ బాక్సులను ఏర్పాటు చేయాలని ఆర్డిఓ ను ఆదేశించారు. ఆయా శాఖలు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతి డిపార్ట్మెంట్ సంఖ్య,ప్రతిపాదిత ఉత్తమ పని తీరు కనపరిచిన ఉద్యోగుల వివరాలు కలెక్టరేట్ కార్యాలయం కు పంపించాలని అన్నారు. ఎమర్జెన్సీ వైద్యసేవల కోసం వైద్య బృందాన్ని ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం లైటింగ్, జనరేటర్ ఏర్పాట్లను చేయాలని ఎస్.పి.డి.సి.ఎల్. అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పల్లెపాగ సౌమ్యకు ఉత్తమ పురస్కారం అవార్డు అందజేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థిని పల్లెపాగ సౌమ్యకు ఉత్తమ పురస్కారం లభించింది. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కొత్తకోట గురుకుల పాఠశాలకు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థిని సౌమ్య బుధవారం నాడు చేనేత కార్మిక అంశాలపై మాట్లాడారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆమెను గురువారం అభినందించి పాఠశాల ఉపాధ్యాయురాలు,అధికారులతో కలిసి పురస్కారం అందజేశారు. గత కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ చేతుల మీదుగా కూడా పురస్కారం అందుకున్న పల్లెపాగ సౌమ్యను పలువురు అభినందించారు.

## తల్లిపాలు బిడ్డకు ప్రయోజనకరం - సిడిపిఓ దమయంతి



**లింగాల, మేజర్ న్యూస్:** తల్లి పాలు బిడ్డకు ఎంతో ప్రయోజనకరమని, బిడ్డను రోగాలబారి నుంచి రక్షించే ఔషధమని ఐసిడియస్ సిడిపివో దమయంతి అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గురువారం లింగాలలోని ప్రాథమిక పాఠశాలలో గల అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణీలకు తల్లిపాలతో బిడ్డకు కలిగే మేలుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి నుంచి వచ్చే ముర్రుపాలు పట్టడంతో శిశువులో వ్యాధినిరోధక శక్తిని పెంపొందిస్తుందని,శిశువు జీర్ణాశయ అభివృద్ధికి దోహద పడుతుంద న్నారు. ముర్రుపాలు శ్రేష్టకరమని, ముర్రుపాలు పట్టడంతో శిశువు మెదడు ఎదుగుదలకు దోహదం చేయడంతోపాటు, జ్ఞాపకశక్తి పెంపొందుతుందన్నారు. తల్లిపాల నుంచి శిశువుకు అన్ని పోషకాలు సమపాళ్లలో అందుతాయన్నారు. పోత పాలకంటే తల్లిపాలు పిల్లలకు మేలన్నారు. తల్లిపాల అవశ్యకతపై మహిళ గర్భం దాల్చినప్పటి నుంచే విస్తృతంగా అవగాహన కల్పించాలని అంగన్వాడి టీచర్లుకు,ఆశ కార్యకర్తలకు సూచించారు. తల్లి ఒడి బిడ్డకు రక్షణ కవచమని శిశువును తన ఒడిలో ఉంచుకొని పాలు పట్టడం ద్వారా వెచ్చదనాన్ని అందించి రోగాల బారిన పడకుండా నివారించవచ్చునని అన్నారు. పాలు ఇవ్వడంతో తల్లికి సైతం ప్రయోజనమేనని వివరించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు ,ఏఎన్ఎం రాజీ బాయ్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం విజయవంతం



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మెజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ నందు ఒకరోజు మండల రిసోర్స్ పర్సన్స్ కు ఉల్లాస్ కార్యక్రమం అక్షర వికాసం పుస్తకం పై జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ ఆదేశానుసారం ఈరోజు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లాస్థాయి వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 11 వ తారీకు లోపు వివో ఏలు గ్రామంలో నిరక్షరాస్యులను గుర్తించి ఉల్లాస్ అప్ లో అప్లోడ్ చేయాలని అదే విధంగా మండల స్థాయి రిసోర్స్ పర్సన్స్ మీ మండలాల్లో అక్షర వికాసం పుస్తకంపై వాలంటీర్ టీచర్లకు రిసోర్స్ పర్సన్స్ కు శిక్షణ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఇంచార్జ్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మధ్యలో డ్రాప్ అయినటువంటి విద్యార్థులను టాస్ ఓపెన్ స్కూల్ పరీక్ష ద్వారా పదవ తరగతి ఉత్తీర్ణులను చేయించాలని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ రెడ్డి, రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్ లక్ష్మీనరసింహారావు జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్స్ శోభన్ బాబు మరియు రాజేందర్, మండల స్థాయి రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.

## ఉపన్యాస పోటీలో పాలికెపాడు విద్యార్థినికి ప్రథమ బహుమతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయిలో నిర్వహించిన ఉపన్యాస పోటీలో మండల పరిధిలోని ని పోలికె పాడు గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నవ్య ప్రథమ బహుమతి సాధించింది గ్రామానికి చెందిన నవ్య కు ప్రథమ బహుమతి ప్రశంస పత్రాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి అందజేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తోటి విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులందరూ కూడా చక్కగా మాట్లాడాలిని సూచించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ యాదయ్య హెచ్ఎం ఈశ్వర చారి స్వామి తదితరులు ఉన్నారు.

## మండల ఏపీఎంగా శ్రీహరి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల మహిళా సమైఖ్య నూతన ఏపీఎంగా శ్రీహరి గురువారం బాధ్యతలు స్వీకరించారు. వివోఏలు నూతన ఏపీఎంను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వివోఏలకు,సీసీలకు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి,సెర్ప్ చేస్తున్నటువంటి అన్ని కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అనిత, కార్యదర్శి జ్యోతి, కోశాధికారి జ్యోతి సీసీలు, విఓఏలు, అకౌంటెంట్లు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎరువుల కొరత లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి...

**వనపర్తిలో ఫర్టిలైజర్ దుకాణాలను పరిశీలించిన కలెక్టర్ ఆదర్శ సురభి...**

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో రైతులకు కావాల్సిన ఎరువులకు సంబంధించి కొరత లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లో ఉన్న రాజారామ్ ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఎరువుల నిల్వకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఏపి, యూరియా, జిప్సం, ఫాస్పరస్ వంటి ఎరువుల వివరాలు సూచిక బోర్డుపై ఉండాలని చెప్పారు. ప్రతి ఎరువుల దుకాణం ముందు ఎరువుల నిల్వ, ధరల సూచిక బోర్డ్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్ ను సూచించారు. యూరియా నిలువలు, డి.ఏ.పి నిలువలు ఆన్లైన్ లో నిక్షిప్తం ఉన్న నిల్వలతో సరిపోల్చి చూసారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు ఉన్నాయని, కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మిరాశీపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా రక్షాబంధన్



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మండలం మీరాశి పల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ కార్యక్రమం ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు భాగస్వాములై రక్షాబంధన్ ను అద్భుతంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో సోదరి సోదరుడు యొక్క పవిత్రమైన ప్రేమకు, నమ్మకానికి, అనుబంధంగా, జరుపుకునే రక్షాబంధన్ కార్యక్రమం అనాదిగా విజయానికి, సంకేతంగా భావిస్తూ, బలమైన బంధానికి అనుబంధానికి, ఆనవాలుగా మారుతూ ఉంది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దక్షిణ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీంపల్లి బాలరాజు, సీనియర్ ఉపాధ్యాయులు మీదే సత్యనారాయణ, కాసూలు బుచ్చా చారి, జి సురేష్, రామన్ గౌడ్, రమేష్ గారు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలతోనే నవజాత శిశువులకు రోగ నిరోధక శక్తి లభ్యం...

**- రొమ్ము క్యాన్సర్ నుండి విముక్తి...**
**- తల్లిపాల ప్రాధాన్యత పై వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన వైద్య విద్యార్థులకు కలెక్టర్ ప్రోత్సాహకాలు.....**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నవజాత శిశువులకు తల్లిపాల ద్వారానే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, కాబట్టి మొదటి ఆరు నెలలు తప్పనిసరిగా తల్లిపాలే ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాల నేపథ్యంలో గురువారం ఎం సి హెచ్ లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవజాత శిశువులకు తల్లిపాల ద్వారానే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, కాబట్టి మొదటి ఆరు నెలలు తప్పనిసరిగా తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. బిడ్డలకు తల్లిపాల ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు తప్పనిసరి అని, ఆ తర్వాత కూడా ఇతర ఆహారంతో పాటు ఇవ్వవచ్చు అని చెప్పారు. తల్లిపాలతో పిల్లలకి ఎన్నో రకాల పోషకాలు అందుతాయని తెలిపారు. కేవలం బిడ్డకు మాత్రమే కాకుండా తల్లికి కూడా పాలు ఇవ్వడం వల్ల మంచి లాభాలు ఉన్నాయని చెప్పారు. బిడ్డతో ఎమోషనల్ బాండింగ్ పెరగడమే కాకుండా, రొమ్ము క్యాన్సర్ ముప్పును నివారించవచ్చని తెలిపారు. కాబట్టి తల్లులు ఈ విషయంపై దృష్టి పెట్టాలని సూచించారు. డాక్టర్లు సైతం కేవలం చికిత్సకి పరిమితం కాకుండా సమాజంలో ఇటువంటి విషయాలపై ప్రజల్లో అవగాహన కల్పించే చర్యలు కూడా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను వివరించిన వైద్యులకు కలెక్టర్ అభినందించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన వైద్య విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా "డబ్బా పాలు వద్దు తల్లిపాలే ముద్దు" అంటూ తల్లిపాల ప్రాముఖ్యత తెలియజేసే విధంగా వైద్య విద్యార్థులు చేపట్టిన నాటక కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. పలు వార్డులను తనిఖీ చేసిన కలెక్టర్ ఎంసిఎచ్ సందర్భంగా భాగంగా కలెక్టర్ ఆసుపత్రిలోని పలు వార్డులను తనిఖీ చేసి వైద్యుల అటెండెన్స్ తనిఖీ చేశారు. ఎదుగుదల సరిగా లేని బిడ్డలను మెరుగుపరిచే ఎన్ ఆర్ సి విభాగాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ అడ్మిషన్స్, ఓపీ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అంగన్వాడీల నుంచి ఎన్ ఆర్ సి కి ఎంతమందిని పంపిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఎదుగుదల సరిగా లేని బిడ్డలను ఎన్ ఆర్ సి కి అడ్మిట్ చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలపై తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్ ఆర్ సి విభాగం వినియోగాన్ని ఇంప్రూవ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నవజాత శిశువుల ఇంక్యుబేటర్ గదిని పరిశీలించిన కలెక్టర్ సదుపాయాల గురించి ఆరా తీశారు. ఆస్పత్రి లో రోగులను కింద కూర్చోకుండా అదనపు బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, జిజిహెచ్ సూపరింటెండెంట్, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, రామచందర్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## చట్ట ప్రకారం అన్ని నిబంధనలు పాటిస్తేనే నూతన రైస్ మిల్లులకు అనుమతి....



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** చట్ట ప్రకారం అన్ని నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తేనే మిల్లులకు అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్యా నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ పెద్దమందడి మండలములో పర్యటిస్తూ మోజర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బాయిల్డ్ రాయిస్ మిల్లును పరిశీలించారు. మిల్లు స్థాపనకు అనుమతి మంజూరు చేసే ప్రక్రియలో భాగంగా, ఆయన మిల్లు యజమానులతో మాట్లాడి, అన్ని భద్రతా ప్రమాణాలు మరియు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ ఉత్పత్తులకు రైతులకు సరైన ధర లభించడంలో ఇటువంటి మిల్లులు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. అయితే పర్యావరణ పరిరక్షణకు సైతం ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం పెద్దమందడి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, భూభారతి రెవెన్యూ సదస్సుల పురోగతిని సమీక్షించారు. భూభారతి రెవెన్యూ సదస్సుల పురోగతిపై అధికారులతో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం ద్వారా ప్రభుత్వ సేవలను మరింత మెరుగుపరచవచ్చని ఆయన అన్నారు.రికార్డు రూమ్ పరిశీలన మరియు సూచనలు: అనంతరం అదనపు కలెక్టర్ రికార్డు రూమ్‌ను సందర్శించి, అక్కడ ఉన్న రికార్డుల నిర్వహణను పరిశీలించారు. అన్ని రికార్డులను సక్రమంగా, భద్రంగా నిర్వహించాలని, రికార్డుల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పౌర సేవలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను శ్రద్ధగా ఆలకించి, పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట డీసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, తహసిల్దార్ సరస్వతి ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఆర్థిక సంఘం నిధులు గోవిందా



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించని కారణంగా 15వ ఆర్థిక సంఘం నిధులు రాకుండా వృదా అయ్యాయని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేశారు. పంచాయితీ ఎన్నికలు నిర్వహిస్తే ఒడిపోతామన్న భయంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వాయిదా వేస్తువ్వస్తున్నారని అన్నారు.పంచాయితీ పాలక వర్గం పాలన ముగిసి ఏడాదిన్నర కాలం గడిచినా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు.పంచాయితీ ఎన్నికలు నిర్వహించని కారణంగా కేంద్రం నుంచి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 వందల కోట్ల నిధులు గండి పడిందని విమర్శించారు.దాంతో గ్రామాల్లో పంచాయితీలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నాయనీ అన్నారు.సమస్యలు తీరక ప్రజలు సతమతం అవుతున్నారనీ అన్నారు.కానీ కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో ఎన్నికలు నిర్వహించకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నదని అన్నారు.ఇలాంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికలు ఏ పుదు నిర్వహించిన తగిన బుద్ది చెప్పాలని ప్రజలను కోరారు.

## సొంత ఇంటిని తలపించేలా పాఠశాలను నిలవాలి

**- మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ను తనిఖీ చేసిన కలెక్టర్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా.. అన్ని సౌకర్యాలు కల్పించి సొంత ఇంటిని తలపించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం నారాయణపేట లోని మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు.మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ వంటగది, సరుకుల గదిని, విద్యార్థులు నిద్రించే గదులను తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య పరమైన జాగ్రత్తలు ప్రతీ విద్యార్థి పాటించాలని అన్నారు. భోజనం చేస్తున్న ఉన్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి విద్యార్థులను భోజనం ఎలా ఉంది స్నాక్స్ లో ఎం ఇస్తారు తదితర ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టి జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ అధికారి రషీద్, ప్రిన్సిపాల్ ఖాజా మెహబూబ్ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మానవ సంబంధాలకు అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ



**లింగాల, మేజర్ న్యూస్:** రక్షాబంధనం అంటే ఒకరిపై ఒకరికి ఉండే ప్రేమనురాగాలకే కాదు మానవ సంబంధాలకు అనుబంధాలకు సంబంధించిన పండుగని ధర్మ రక్షణ సమితి అంశకాలిక్ కార్యకర్త బొజ్య నాయక్ అన్నారు. గురువారం మండలంలోని అప్పాయి పల్లి గ్రామంలో ధర్మరక్షణ సమితి ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ పురుషులకు, మహిళలకు, పిల్లలకు రాఖీలను కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షాబంధన్ అంటే రక్షణ బాధ్యత (సంరక్షణ) యొక్క బంధమని అన్నారు. ఈ రక్ష ఇంటింటికి వెళ్లాలన్న సంకల్పంతో ప్రతి ఇంటికి వెళ్లి రాఖీలను కట్టే కార్యక్రమాన్ని రాఖీ పౌర్ణమి పండుగ రోజు వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి రాఖీలను కట్టే కార్యక్రమాన్ని ధర్మరక్షణ సమితి చేపట్టిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంశకాలిక్ కార్యకర్త నిరంజనమ్మ తదితరు పాల్గొన్నారు.

### తోబుట్టువులుగా భావిస్తూ చెట్లకు రాఖీలు కట్టిన విద్యార్థులు...



**కోస్గి మేజర్ న్యూస్:** అన్నా చెల్లెల అనుబంధాన్ని మరింత బలపరిచే రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం కోస్గి మండలం మీర్జాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎర్త్ క్లబ్ ఆధ్వర్యంలో హరితదళ విద్యార్థులు వృక్షబంధన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు తాము స్వయంగా తయారుచేసిన పర్యావరణహిత రాఖీలు చెట్లకు కట్టి వాటితో తమ అనుబంధాన్ని పెంచు కున్నారు. నేను నీకు రక్ష...నీవు నాకు రక్ష...అని ప్రతిజ్ఞ చేశారు. చెట్లకు పూజలు చేసి తోబుట్టువులుగా భావిస్తూ హారతులు ఇచ్చి చెట్ల పై తమ ప్రేమను చాటుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ హరిత దళ సమన్వయకర్త వార్ల మల్లేశం మాట్లాడుతూ జీవుల మనుగడ లో చెట్లు ఎంతో కీలకమని జీవకోటికి అవసరాలను తీరుస్తూ, ప్రాణ వాయువు ను అందిస్తూ జీవుల ఉనికిని భూమి పై ఉన్న చెట్లు కాపాడుతున్నాయని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి ఈ రాఖీ పండుగ సందర్భంగా ఒక మొక్క నాటి వృక్షం లా ఎదిగే వరకు కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు సిద్రాములు, ఉపాధ్యాయులు భీమయ్య, మల్లయ్య, సంతోష్, అహమద్ పాషా, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లన్నీ బురదమయం ...



**కోస్గి మేజర్ న్యూస్:** చిన్నపాటి వర్షాలకే రోడ్లన్నీ బురదమయంగా మారి రాకపోకులకు ఇబ్బందిగా మారింది. పట్టణంలోని పలు కాలనీలలో అండర్ డ్రైనేజీ ఏర్పాటు కోసం తీసిన గుంతల వల్ల రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. కోస్గి మున్సిపల్ పరిధిలోని కాలనీలలో అండర్ డ్రైనేజ్ నిర్మాణం కొరకు పైపులైన్లను ఏర్పాటు చేస్తుండడంతో చిన్నపాటి వర్షాలకు రోడ్లన్నీ బురదగామారి కాలనీవాసులకు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. డ్రైనేజీ నిర్మాణం కొరకు తీసిన గోతులను సరిగా పూడ్చకపోవడంతో వాహనాలు సైతం ప్రమాదాలకు గురవుతున్నాయి. సంబంధిత అధికారులు పనులు జరుగుతున్న విధానాలను గమనించకపోవడంతో పనిచేసే సిబ్బంది ఇష్టానుసారంగా గోతులను శుభ్రం చేయకుండానే వెళ్తున్నారు. దీంతో కాలనీలలోని అంతర్గత రహదారులన్నీ బురదతో నిండి ఉండడంతో కాలనీవాసులకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు పనుల పర్యవేక్షణ సమీక్షించి ఎప్పటికప్పుడు పైపులైన్లను బిగించి గోతులను శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

### గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం ఫుడ్ ఇన్స్పెక్టర్ మౌనిక ఆకస్మిక తనిఖీ చేశారు. సామాగ్రి నాణ్యతను తనిఖీ చేశారు, వంట సిబ్బందిని అప్రాన్లు చేతి తొడుగులు ధరించినందుకు అభినందించారు. కూరగాయలను తనిఖీ చేశారు. ల్యాబ్ పరీక్ష కోసం ఆహార నమూనాలను సేకరించి సిబ్బందితో సంభాషించారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన కఠినమైన మార్గదర్శకాలను పాటించాలని ఆదేశించారు. మైనారిటీ గురుకుల పాఠశాల సొసైటీ ప్రధాన కార్యాలయం నుండి షీ టీం విజిలెన్స్ అధికారి జమీర్ తో కలిసి మైనారిటీ జూనియర్ కళాశాల మక్తల్ గర్ల్స్ 1 ని సందర్శించారు. వారు విద్యార్థులు సిబ్బందితో సంభాషించారు, పేద నేపథ్య విద్యార్థులకు వివిధ స్కాలర్షిప్లను వివరించారు. అడ్మిషన్లు, విద్యార్థుల విద్యా పనితీరు గురించి ఆరా తీశారు. చివరగా పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రాథమిక ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రమావత్ సంతోషి, డాక్టర్ సాయిరాం మాట్లాడుతూ %-% "నులిపురుగుల కారణంగా పిల్లల్లో శరీర దౌర్భల్యం, రక్తహీనత, బరువు తక్కువగా ఉండటం వంటి సమస్యలు ఎదురవుతాయి. అలాంటి పరిస్థితులను నివారించేందుకు 6 నెలలకోసారి అల్బెండాజోల్ మందును తప్పనిసరిగా ఇవ్వాలి" అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 నుండి 19 ఏండ్ల వయస్సు గల పిల్లలకు ఉచితంగా ఈ మందు పంపిణీ జరుగుతున్నదని పేర్కొన్నారు. పాఠశాలలో చదివే 5%-%19 ఏళ్ల పిల్లలకు: ఆగస్టు 11నే వారి పాఠశాలల్లోనే నులిపురుగుల నివారణ మాత్రలు ఇవ్వనున్నారు. పిల్లలు తప్పనిసరిగా ఈ మందులు తీసుకోవాలనీ, తల్లిదండ్రులు కూడా ఈ విషయంలో శ్రద్ధ వహించాలని అధికారులు సూచిస్తున్నారు. 1%-%5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులు, బడి బాయిలు, కోమారదశలో ఉన్న వారు: వారికి అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి నులిపురుగు నివారణ మాత్రలు తీసుకోవాలి. అవసరమైతే వారిని సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లాలన్నారు. చెదురుముదురు పరిశుభ్రత లోపించిన చోట పిల్లలు మట్టి తినడం, కచ్చే తిండి తినడం, చేతులు సరిగ్గా కడుక్కోకపోవడం వంటివి నులిపురుగుల ప్రబలానికి దారితీసాయన్నారు కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రమావత్ సంతోషి, డాక్టర్ సాయిరాం, డాక్టర్ నరేందర్, ఎంపీడీవో ధనుంజయ గౌడ్, ఎంఈఓ మాధవి, సూపర్వైజర్లు నరసింహులు, మణిమాల, అంగన్వాడి సూపర్వైజర్ గీత, కళాశాల ప్రిన్సిపల్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమెరికా పెత్తనాన్ని సహించేది లేదు - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




**పాలమూరు మేజర్ న్యూస్:** దేశ సర్వ భౌమాధికారంలో అమెరికా పెత్తనాన్ని సహించేది లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. రష్యా నుండి ఆయిల్ కొనుగోలు చేయొద్దని, 50 శాతం సుఖాలను విధిస్తూ భారతదేశ పై ఆంక్షలు విధిస్తున్న సామ్రాజ్యవాద బృంద నాయకుడు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలను సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గురువారం సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ పార్టీ జిల్లా విస్తృత సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. భారత్ పై సుంకాలు పెంచుతానని భారతదేశాన్ని బెదిరిస్తున్నా దేశ ప్రధాని మోడీ నోరు మెదపడం లేదని, పార్లమెంట్లో చర్చించడానికి ముందుకు రావడంలేదని విమర్శించారు. ట్రంపు ఆంక్షల తో వ్యవసాయం, ఫార్మా రంగాల్లో తీవ్ర సంక్షోభం ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ మిత్రుడని చెప్పుకుంటున్న మోడీ విదేశాంగ విధానం పట్ల తన వైఖరి ఏమిటో స్పష్టం చేయాలన్నారు. బీహార్ ఎన్నికల్లో ప్రతిపక్షాల మైనార్టీ లకు చెందిన ఓట్లను తొలగించడం సరైంది కాదని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఓట్లు తొలగించడం పట్ల ఈ సి పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసినా మోడీ ప్రభుత్వానికి కనువిప్పు కలగక పోవటం సిగ్గుచేటు అన్నారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి బిల్లు ఆమోదించక పోవడం దుర్మార్గమన్నారు. కేంద్ర నిర్లక్ష్య ధోరణి వల్ల స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడుతూ స్థానిక సంస్థల నిధులు రావడంలేదని, ఫలితంగా గ్రామాలు, పట్టణాల అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బల్కచర్ల విషయంలో రాద్ధాంతం తగదని, మిగులు, వరద జలాల్లో తెలంగాణ వాటా తేల్చాక బాల్కచర్ల నిర్మాణం చేపట్టాలని, అపెక్స్ కమిటీ, మేధావుల సూచన, సలహాలను స్వీకరించాలని, కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కమిషన్ రిపోర్టును అఖిల పక్ష సమావేశం నిర్వహించి బహిర్గతం డిమాండ్ చేశారు. పార్టీ విస్తరణ కోసం భూములు, ఇండ్ల స్థలాలు, రోడ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ల సమస్యలపై ప్రజా పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్లు అమలు కోసం 9, 10 తేదీల్లో అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర నాయకురాలు జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి ఏ రాములు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్. కురుమూర్తి, వి పద్మ, నాయకులు చంద్రకాంత్, రాజ్ కుమార్, మోహన్, జగన్, వేణుగోపాల్, ఆర్ రామ్ రెడ్డి, వల్లభాపురం జనార్ధన, కమర్ అలీ ఖాజా మైనుద్దీన్, ఖయ్యాం, చంద్రమ్మ, నాగమణి పాల్గొన్నారు.

### ఫోరం తోనే ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారం



**పాలమూరు మేజర్ న్యూస్:** ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే సత్తా 'ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం' కు మాత్రమే ఉందని ఆ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు రాజసింహుడు, రవీందర్ రెడ్డి లు అన్నారు. గురువారం స్థానిక తెలంగాణ చౌరస్తాలోని రెడ్ క్రాస్ భవనంలో నిర్వహించిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు చనిపోతే దహన సంస్కారాలకు ఇచ్చే 5 వేల రూపాయలను 20 వేల కు, తదుపరి 30 వేల రూపాయలను సర్క్యులర్ నెం.పిడి-21/2023, తేది 6-10-2023 ద్వారా తమ ఫోరం పెంచేలా చేసిందని, అలాగే జీవితకాలపు స్మార్ట్ ఐడెంటిటీ కార్డులను, ఆయా జిల్లాలోని విశ్రాంత ఉద్యోగుల ముఖ చిత్రాలను స్థానిక ఆర్టీసీ క్లీనిక్ లలోని కంప్యూటర్ల లలో నిక్షిప్తం చేసే విధానాన్ని యాజమాన్యం చేత ప్రవేశ పెట్టించిందన్నారు. ఆర్టీసీ క్లినిక్ లలో డాక్టర్ల నియమాకం, మందుల సరఫరా పెరుగుదల, కనీస పెన్షన్ పెంపుదల కై గత 8 ఏళ్లుగా నిరసనలు, ఆందోళనలు చేపట్టిందన్నారు. అనంతరం ఎన్నుకున్న ఫోరంలో జిల్లా నూతన కమిటీ గౌరవాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నారాయణ, అధ్యక్షుడు ఎ.రాజసింహుడు, ఉపాధ్యక్షులు డి.భగవంతు, జెఎన్ రెడ్డి, లలితమ్మ, ప్రధాన కార్యదర్శి కె.రవీందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు కె.అంజన్న, బషీరోద్దీన్, వెంకన్న, సహాయ కార్యదర్శులు బి.మోహన్ రెడ్డి, కెఎల్. డెవిడ్, జాహింగీర్, కోశాధికారి బుచ్చన్న, సలహాదారులు జిబి పాల్, ఉమేష్ కుమార్, వెంకట్ నారాయణ, నాగాంజనేయులు ఉన్నారు.

## మళ్లీ గెలుస్తా...పేటకు సాగునీరు అందిస్తా



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కానుకుర్తి గ్రామంలో నారాయణపేట - కోడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు మద్దతుగా బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు ఎస్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా మళ్ళీ నేనే గెలుస్తానని నారాయణపేట ప్రాంత రైతులకు సాగునీరు అందిస్తానని ధీమా వ్యక్తంచేశారు. భూనిర్వాసిత రైతుల ఆందోళనకు ఆయన మద్దతు ప్రకటించారు. న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రైతులు కానుకుర్తి నుండి నారాయణపేట కు పాద యాత్ర చేపట్టారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ తానే ఎమ్మెల్యేగా గెలుస్తానని నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందిస్తానని అన్నారు. ఈ ప్రాజెక్టుకు రైతులు వ్యతిరేకం కాదని వారి న్యాయమైన డిమాండ్ల ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులకు బి ఆర్ ఎస్ అండగా నిలబడుతుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా రైతులకు అన్ని పార్టీలు అండగా నిలువాలని కోరారు. ఒక్క కానుకుర్తి గ్రామంలోనే రైతులు ఈ ప్రాజెక్టు కోసం 720 ఎకరాల భూమి కోల్పోతున్నారని అన్నారు. కానీ ఈ గ్రామంలో ఎన్ని ఎకరాలకు సాగునీరు అందిస్తారో డి పి ఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులను భయభ్రాంతులకు గురి చేస్తే బి ఆర్ ఎస్ చూస్తు ఊరుకోదని స్పష్టం చేశారు. భూమి కోల్పోతున్న రైతులకు ఎకరాకు 30 లక్షల పరిహారం, పునరావాసం తోపాటు ప్రభుత్వ పథకాలను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతుల బాధలను ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎంపిపి అమ్మకోళ్ళ శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బ సిరెడ్డి, కే.భీమయ్య గౌడ్, కిషన్ రావు, రాములు, సుభాష్, తిప్పన్న, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన నేత్రవైద్య శిబిరం..



**కోస్గి మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ కోస్గి అధ్వర్యంలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరం విజయవంతమైనట్లు నేత్ర వైద్యులు భాస్కర్ గౌడ్ తెలిపారు. గురువారం కోస్గి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో. ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిభిరం లో మండల పరిధిలోని 43 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 35 మందికి కంటిశుక్లాల లోపాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. వీరికి ఉచిత అపరేషన్ల కొరకు ఏనుగొండ రాంరెడ్డి కంటి హాస్పిటల్ లో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కోస్గి లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేందర్ గౌడ్, మాజీ అధ్యక్షులు పూర్ణచంద్రాయాదవ్, కోశాధికారి బెజ్జు వెంకట్ రాములు. మాజీ లయన్ సభ్యులు వెన్నశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేయాలి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులుఎన్ రామచంద్ర రావు మార్గ నిర్దేశం మేరకు ఈరోజుజిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో విభజన గాయాల స్మృతి దినం హర్ ఘర్ తిరంగా తిరంగా యాత్రలపై తిరంగా యాత్ర కార్యక్రమ జిల్లా కన్వీనర్ పెద్దిరాజు అధ్యక్షతన జిల్లాస్థాయి కార్యశాల నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా అభియాన్ లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని పేద ధనిక చిన్న పెద్ద అన్న తేడా లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్నారని ఇల్లు కాలనీలో సొసైటీలో ఒక ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగిరితే దాన్ని అనుసరించి అన్ని ఇళ్లపై త్రివర్ణ పతాకాలు ఎగరడం కనిపిస్తుందని ఘర్ ఘర్ తిరంగా అనేది మన త్రివర్ణ పతాక వైభవాన్ని ఇనిబడింపజేసే ఒక ప్రత్యేక పండుగగా మారిందని ఈ ఆనందోత్సాహాల్లో త్రివర్ణ పతాకం మనల్ని ఐక్యంగా కలిపి ఉంచుతుందని తాజాగా జరిగిన మన్ కీ బాత్ లో నరేంద్ర మోడీ ప్రశంసించారని, జిల్లాస్థాయి కార్యాశాలలో జిల్లా అధ్యక్షులు డి నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి కేతూరి బుడ్డన్న అభియాన్ కన్వీనర్ పెద్దిరాజు మోర్చాల రాష్ట్ర నాయకులు జ్యోతి రమణ పి అలివేలమ్మ సహా కన్వీనర్లు కదిరే మధు బాసెట్టి శీను అశ్విని రాధా జిల్లా ఉపాధ్యక్షులు బి కుమారస్వామి సుమిత్రమ్మ విష్ణువర్ధన్ రెడ్డి అధికార ప్రతినిధులు తిరుమలేష్ మని వర్ధన్ సాగర్ గోర్ల బాబురావు కార్యదర్శి బోయిళ్ళ రామ్మోహన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ మోర్చాల జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్ ఎండి ఖలీల్ గంధం ప్రవీణ్ వెంకట్రాంరెడ్డి కల్పన మండల అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ సంద వెంకటేష్ ముప్పూరి చెన్నయ్య బుచ్చిబాబు గౌడ్ తిరుపతి రెడ్డి బాలు నాయక్ విష్ణువర్ధన్ క్రాంతి నాయుడు నాగరాజు యాదవ్ సోషల్ మీడియా ఆనంద్ కార్యాలయ కార్యదర్శి అంజి యాదవ్ పాల్గొన్నారు.

## పదవి విరమణ ఉద్యోగానికి సేవకు కాదు
## ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ తప్పదని విరమణ తర్వాత సేవాభావంతో పనిచేయాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు అన్నారు గోపాల్పేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో హెచ్ఎం విజయ అధ్యక్షతన ప్రభుత్వ పాఠశాలలో పనిచేసి పదవి విరమణ పొందిన ఉప్పులూరి ర మాదేవి సన్మాన కార్యక్రమం కి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు నేడు తమిళనాడుకు చెందిన ప్రముఖ సైంటిస్ట్ శ్రీ స్వామినాథ జన్మదినవని ఈ కార్యక్రమం ఈరోజు ఈ కార్యక్రమం నిర్వహించడం ప్రత్యేకత సంచరించుకున్నదని అన్నారు రమాదేవి భర్త తాళాల రమాకాంత్ చక్కటి గాయకుడని వారి సంతానం ప్రణవ సాయి సాయి చరణ్ లు చక్కటి గాయకులను అది పాటలంటే తనకు ఎంతో ఇష్టమని అన్నారు విద్యార్థులు కూడా ఇలా కళలో రాణించాలన్నారుగుర్తు జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని ఎంఈఓ ప్రభాకర్ హెచ్ఎం రాందేవ్ రెడ్డి చెన్న పద్మమ్మ తదితరులున్నారు.

## ఎరువుల దుకాణాలపై ఏడీఏ చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఎరువుల దుకాణాలను గురువారం అచ్చంపేట వ్యవసాయ శాఖ సహాయక సంచాలకులు ఎం. చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎరువుల అమ్మకాలు నిల్వల రికార్డులు తదితర అంశాలను శ్రద్ధగా పరిశీలించారు. అనంతరం ఆయనమాట్లాడుతూరైతులకు ఎరువులు సరఫరాలో పారదర్శకత కోసం ఈపీఓఎస్ (బయోమెట్రిక్) విధానంలో అమ్మకాలు జరగాలని స్పష్టం చేశారు. మండలంలో ప్రస్తుతం 700 బస్తాల యూరియా నిల్వ అందుబాటులో ఉందని రైతులు యూరియా కొరత గురించి ఆందోళన పడవద్దని తెలిపారు. అలాగే రైతులు మోతాదుకు మించి యూరియా వాడకూడదని ఆయన సూచించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని సీఈఓ విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లి వారోత్సవాలు



**మల్దకల్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రం లో శుక్రవారం డాక్టర్ స్వరూప రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ హేమలత హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భవతి ఉన్నప్పుడు మంచి పోషక విలువల కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే సంవత్సరంలోపు ముర్రుపాలు పట్టించడం వలన వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఐదు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత అదనపు ఆహారంతో పాటు తల్లిపాలు రెండు సంవత్సరాలు వరకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా-చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షా బంధన్,



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** అన్నా-చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లాలోని మహిళా సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "మన దేశ సంస్కృతి, జీవన తాత్వికతకు రాఖీ పండుగ ఒక వేదికగా నిలుస్తుంది. శ్రావణ మాసం పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండుగతో కుటుంబ బంధాలు మరింత బలపడతాయి," అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ని శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాల చిన్నారులు కలెక్టర్‌కు రాఖీ కట్టి ఆశీర్వాదం పొందారు. కలెక్టర్ వారిని ఆప్యాయంగా పలకరిస్తూ, రాఖీలు కట్టించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సోదరులకు రాఖీ కట్టడం ద్వారా, వారితో తనకు రక్షణ ఉందని సోదరీమణులు భావిస్తారు. ఇది మన భారతీయ సంస్కృతి విశిష్టత. సంప్రదాయాలను పాటించడం ద్వారా మానవ విలువలను పరిరక్షించవచ్చు. ఈ పండుగ సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు, మానవ సంబంధాలు, కుటుంబ అనుబంధాలను బలపరుస్తుంది" అని తెలిపారు. అనంతరం కలెక్టర్ చిన్నారులతో కలిసి ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రతిపక్ష నాయకుల మోసపూరిత మాటలు నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కోరారు. భూములు కోల్పోతున్న రైతులకు సంతకం పెట్టిన వారంలోపే నష్ట పరిహారం చెక్కులు అందిస్తామని చెప్పారు. అదేవిధంగా ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్ రెడ్డి ఈ విషయం గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు కే బాల్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, ఎం శ్రీనివాస్,ఖాజామియా, బర్ల ఆనంద్, కన్కిరెడ్డి, తమ్మలి రఘు, వెంకటరామిరెడ్డి, నెల్లి మాణిక్యప్ప , పిడుగు అంజప్ప మరియు యువ నాయకులు ముస్తాపెట్ రాము, తమ్మలి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న ఉచిత కంటి చికిత్స శిబిరం

**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యం లో నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీ, రామకృష్ణ టాకీస్ రోడ్డు లోని శోభ ఆప్టికల్ లో ఈ నెల 13న బుధ వారం నాడు ఉదయం 9గంటలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఆప్తాలమిక్ ఆఫీసర్ బి.శివారెడ్డి తెలిపారు.ఈ శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి,క్యాటరాక్ట్ పొరగల వారినీ ప్రత్యేక అంబులెన్స్ ద్వారా లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రి,ఎనుగొండ, మహబూబ్ నగర్ కి పంపించి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించనునట్లు తెలిపారు.రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా రక్త పరీక్షలు,సాధారణ పరీక్షలు,ప్రతిరోజు నిర్వహిస్తారని తెలిపారు.శిబిరానికి వచ్చే ముందు ఆధార్ కార్డు,ఓటర్ కార్డ్,లేదా రేషన్ కార్డ్ జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు.మరిన్ని వివరాల కు 9440454284, 8106333324 నెంబర్ లలో సంప్రదించాలని కోరారు.

## పంటలను ఎప్పటికప్పుడు పరిశీలన చేసుకోవాలి



**మహమ్మదాబాద్: మేజర్ న్యూస్ :** మండల పరిధిలో మొకర్లాబాద్‌లో గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు గురువారం ఓరైతు పొలం దగ్గరకు వెళ్లివరి నాటుతున్న కూలీలను ఏ విధంగా వరి నాటుతున్నారో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులను అడిగి తెలుసుకున్నారు.క్షేత్ర స్థాయిలో వరినాట్లు,రైతులకు పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏవో,నరేందర్,వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిత,స్థానిక రైతులు పాల్గొన్నారు. వరినాట్ల సమయంలో కొనలు తుంచడం వల్ల కాండం తొలుచు పురుగు స్టెమ్ బోరర్ ఆశించే అవకాశం తగ్గుతుందని తెలిపారు.ముఖ్యంగా, బాగా పెరిగిన నారుమళ్లలో ఈ పురుగు ఎక్కువగా నష్టం కలిగిస్తుందని,కాబట్టి నాట్లు వేసే ముందు కొనలు తొలగించడం ఉత్తమమని సూచించారు. ఈ కార్యక్రమం రైతులకు వరి సాగులో ఆధునిక పద్ధతులు,పురుగుల నివారణ చర్యలపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించింది.రైతులు ఈసూచనలను పాటించడం ద్వారా పంట దిగుబడిని పెంచుకునేందుకు అవకాశం ఉంటుందని వ్యవసాయ అధికారులు తెలిపారు.

## సూర్య కథనానికి కదిలిన జిల్లా యంత్రాంగం
### హాస్టల్లో విద్యార్థుల పరిస్థితిపై విచారణ: జిల్లా అధికారులు



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బుధవారం హాస్టల్లో జరిగిన సంఘటన సీరియస్‌గా తీసుకున్న జిల్లా అధికారులు హాస్టల్ పరిస్థితులపై విచారణ ప్రారంభించారు. ఈ సంఘటన నేపథ్యంలో బాయ్స్ హాస్టల్‌ను జిల్లా అధికారులు ఉమాపతి గురువారం సందర్శించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించడమే కాకుండా, ఆహార నాణ్యత, వసతులు, మరియు ఆరోగ్య పరిరక్షణపై పలు అంశాలు గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.వార్డెన్ జగదీశ్వర్ రెడ్డి ని మరియు ఇతర అధికారులను విచారణలో భాగంగా సంప్రదించిన జిల్లా అధికారులు, విద్యార్థుల నుంచి నేరుగా సమాచారం తీసుకొని పలు చర్యలు చేపట్టారు. విద్యార్థులు వేదికపై పలు సమస్యలు ప్రస్తావించగా, వాటిపై స్పందించిన వార్డెన్ వాటిని త్వరితగతిన పరిష్కరించనున్నట్టు హామీ ఇచ్చారు.జరిగిన సంఘటన నేపథ్యంలో ఇప్పటికే పలు విద్యా సంస్థల పర్యటనలు నిర్వహిస్తున్న అధికారులు, పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ప్రత్యేకంగా ఏబీవీపీ నాయకులను పిలిపించి, తగిన చర్యలపై చర్చలు జరిపినట్లు సమాచారం. విద్యార్థి సంఘాలు, రాహుల్, బాలాంజనేయులు, శివ, మాట్లాడుతూ అన్యాయం జరిగితే ఊరుకోమన్నారు.విద్యార్థుల సంక్షేమమే ప్రధానమని అధికారులు హామీ ఇచ్చారు. వెంటనే నైట్ వాచ్‌మెన్ రాముని విధులకు తిరిగి నియమించాలని, టాయిలెట్లు, నీటి సరఫరా, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం కార్యాచరణ రూపొందించాలని జిల్లా అధికారులు పేర్కొన్నారు. ఇట్టి సంఘటనను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి స్పందించిన సూర్య కథనానికి ధన్యవాదాలు తెలిపిన ఏబీవీపీ నాయకులు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అరవింద్, కార్తీక్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రలాలో అడ్డగోలు వసూలు అరికట్టండి



**ఐజ మేజర్ న్యూస్ :** శాంతినగర్ ఐజ పట్టణ కేంద్రంలో మీ సేవ నిర్వాహకులు అడ్డు అదుపు లేకుండా తోచిన కాడికి దోచుకోవడమే హద్దుగా చేసుకొని మూడు పువ్వులు ఆరు కాయలుగా ఆన్లైన్ సెంటర్లు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు శాంతినగర్ పట్టణంలో మీ సేవ నిర్వాకుడు ఆన్లైన్ ఏమి చేయాలన్న ప్రభుత్వ రుసుము కన్నా 200 నుండి 300 వరకు ఎక్కువ వసూలు చేస్తున్నారు, అలాగే ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాకుండా ఎక్కువ వసూలు చేస్తూ అమాయక ప్రజలను నుంచి అధిక రూపాయలు వసూలు చేస్తున్న నిర్వాహకుడి పై చర్యలు తీసుకొని ఐడిని బ్లాక్ చేయాలని ఈడీఎం నీ కోరారు. ఆయనపై సమగ్రమైన విచారణ చేసి ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్న మీసేవ నిర్వహణ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని అలాగే ఇలాంటి వారి ఐడీలను బ్లాక్ చేసి పేద బడుగు బలహీన వర్గాలను కాపాడాలని అన్నారు. ఒక శాంతినగర్ లోనే కాక ఐజలో కూడా ఇలాంటి కార్యకలాపాలకు అడ్డు అదుపు లేకుండా మీ సేవ నిర్వాహకులు ప్రజలను వేధిస్తున్నారని పనిచేయాలి అంటే కచ్చితంగా లంచం ఇవ్వాలి ఆఫీసులో అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ పుట్టిన సర్టిఫికెట్ నుంచి డెత్ సర్టిఫికెట్ వరకు ఏ సర్టిఫికెట్ కావాలి అనినా విపరీతమైన దోపిడీకి గురి చేస్తున్నారు, రేషన్ కార్డు విషయంకొస్తే ఇంకా చెప్పనవసరం లేదు కాబట్టి అధికారులు ప్రతి ఒక్క మీసేవ సెంటర్ను సందర్శించి విచారణ చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు హలీం పాష, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జమ్మిచెడు కార్తిక్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శిగా బాలకిషన్



**పాలమూరు మేజర్ న్యూస్:** ఈనెల 5,6 తేదీలలో జడ్చర్ల పట్టణంలో జరిగిన సిపిఐ జిల్లా 23వ మహాసభల్లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శిగా బృంగి బాలకిషన్ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతోపాటు కార్యవర్గ సభ్యులుగా ఎనిమిది మంది పరమేష్ గౌడ్, కొండపల్లి రాము, పీ.సురేష్,బాగి కృష్ణయ్య, ఆర్ అల్వాల్ రెడ్డి గోవర్ధన్,పద్మ తో మరో 19 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకున్నారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా కల్పించాలని, పాలమూరు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా అగ్రికల్చర్ కోర్సులను ప్రవేశపెట్టాలని,మాచర్ల గుంటూరు రైల్వే లైన్ వెంటనే కేంద్రంతో ఒప్పించి నిర్మాణం చేపట్టాలని, పరిశ్రమల్లో పనిచేస్తున్న అన్ని రంగాలకార్మికులకు పని గంటలు పెంచే 282 జీవోను వెంటనే ఉపసంహరించాలని తీర్మానాలను ఆమోదించారు.

## బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**గండీడ్ మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు సంటెం వెంకటయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గండీడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, మినీ గురుకుల విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల బిజెపి అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు మల్కయ్య,భద్రేశ్వర్, బీజేవైఎం అధ్యక్షులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సాతాపూర్ గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన దొడ్ల బాలస్వామి, ఆడం నాగమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 40,500 విలువైన చెక్కులను గ్రామ కాంగ్రెస్ నాయకుడు శివా రాజేశ్వరరావు గురువారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు కొండంత అండలాంటిది. ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు ప్రభుత్వం తోడుగా నిలుస్తుంది, అని చెప్పారు. ప్రభుత్వం ప్రజల పక్షంగా ఎప్పుడూ ముందుంటుందని, అవసరమైన వారందరికీ ఈ నిధుల ద్వారా సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, జూపల్లి యువసేన నాయకులు ఆరేపల్లి అర్జును యాదవ్, సాయి గౌడ్, మహేష్, కోళ్ల రాము, డి వెంకట్ స్వామి, సత్యం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు ప్రభుత్వం తీసుకుంటున్న ఉత్తమ కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు బాగా చదువుకోవాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని దాతలు కోరారు, మండలంలోని గౌతంపల్లి ప్రాథమిక పాఠశాలలో దాతలు యాదా రెడ్డి రూపాయలు 13 వేల విలువైన ప్రింటర్, రఘు మా రెడ్డి 5000 రూపాయల విలువైన డ్రమ్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ గా అందజేశారు. సందర్భంగా దాతలు మాట్లాడారు. అంగన్వాడి కార్యకర్త నాగమణి, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డ్రమ్ సీడర్ విధానంతో శ్రమ,ఖర్చు ఆదా
## వ్యవసాయ అధికారిని బి. నాగజ్యోతి



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో గురువారం డ్రమ్ సీడర్ పద్ధతిలో చేసే వరి సాగు గురించి కోడేరు మండల వ్యవసాయ అధికారిని బి. నాగ జ్యోతి, వ్యవసాయ విస్తరణ అధికారి మధుసూదన్ రెడ్డి క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ డ్రమ్ సీడర్ యంత్రాన్ని ఉపయోగించి సాగు చేయడం వలన కలిగే లాభాలను రైతులకు తెలిపారు. డ్రం సీడర్ ద్వారా విత్తుకున్నప్పుడు విత్తనాలను 12 గంటలు నానబెట్టి 24 గంటలు మండే కట్టి కొద్దిగా ముక్కుపలిగిన గింజలను డ్రమ్ లో వేసి లాగాలి. ఈ పద్ధతి లో సాగు చేయడం వల్ల శ్రమ,ఖర్చులు మరియు సమయాన్ని తగ్గించడం, అలాగే నీటిని ఆదా చేయడం జరుగుతుంది అని వారు తెలిపారు. ఎకరానికి 8- 12 కేజీల విత్తనాలు సరిపోతాయి. ఒకసారి లాగినప్పుడు 8 వరుసలు పడతాయి. 16 వరసలకు మధ్య 20 సెంటీమీటర్ల కాలిబాట(అల్లివేస్) వదలడం ద్వారా గాలి ప్రసరణ, సూర్యకాంతి, రసాయనిక మందుల పిచికారి సులభం అవుతుంది అని అన్నారు. ఈ పద్ధతిలో వేసుకున్నప్పుడు నీరు లేకుండా బురద పదునులో మాత్రమే లాగాలి. నీరు ఉన్నట్లయితే విత్తనం మురిగిపోతుంది అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు వద్దే కర్రన్న , దూ రెడ్డి వెంకట్ రెడ్డి, దూ రెడ్డి విజయ రెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

# ఎంఆర్పీకి మించి అమ్మకాలు చేస్తే చర్యలు తప్పవు.

- నిల్వల బోర్డులు, పూర్తి రికార్డు తప్పనిసరి.
- అమ్మిన ప్రతి బస్తాకు పూర్తి రికార్డు ఉండాలి.
- కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు.
- రిజిస్టర్లలో లోపాలు,అధికారులపై కలెక్టర్ ఆగ్రహం.
- ఎరువుల విక్రయాల సరైన పత్రాలు అందుబాటులో లేనందున అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఎరువుల దుకాణాల్లో ఎరువుల బస్తాల్ని ఎంఆర్పీ ధరల కన్నా అధిక ధరలకు అమ్మితే, రిజిస్టర్ లో నమోదు వ్యత్యాసాలు ఉంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఎరువుల దుకాణాల వద్ద రాసిపెట్టిన నిల్వలు, షాపు, గోదాములో ఉన్న నిల్వలను పరిశీలించారు. రిజిస్టర్లలో నమోదు చేసిన ఎరువుల విక్రయ వివరాలు, నిబంధనల ప్రకారం ఉండకపోవడాన్ని కలెక్టర్ గమనించారు. రైతుల వివరాలు రిజిస్టర్లలో సక్రమంగా లేకపోవడాన్ని జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన పత్రాలు ఎందుకు అందుబాటులో ఉంచలేదని అధికారులను ప్రశ్నించారు. పత్రాలు లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కల్వకుర్తి వ్యవసాయ సహకార సంఘానికి 405 మెట్రిక్ టన్నుల యూరియాను అందించడం జరిగిందని, ఇప్పటివరకు 395 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందజేసినట్లు రిజిస్టర్లు నమోదు చేశారని, ఒక్కో రైతుకు సరఫరా కన్నా ఎక్కువ యూరియాను అందించడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల వ్యవసాయ పంటల ఆధారంగా యూరియాను అందించాలని ఇదివరకే అనేకమార్లు ఆదేశించిన, ఎందుకు పాటించలేదని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల బస్తాలను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా అమ్మితే చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ధరలను పర్యవేక్షించాలనీ, తరచూ ఆకస్మిక తనిఖీలు చేయాలనీ వ్యవసాయాధికారులను ఆదేశించారు. రైతులకు అవసరానికి మించి ఎరువులు ఇవ్వరాదని, అదివల్ల కృత్రిమ కొరతలు ఏర్పడే అవకాశముందని హెచ్చరించారు. అన్ని ఎరువుల దుకాణాల వద్ద నిల్వలు మరియు ధరల వివరాలు బోర్డులపై స్పష్టంగా చూపించాలనీ సూచించారు. డిఎపి, యూరియా, జిప్సం వంటి ఎరువుల నిల్వల పరిస్థితిని పరిశీలించారు. అమ్మిన ప్రతి బస్తా పూర్తి వివరాలు రిజిస్టర్లలో నమోదు చేయాలని స్పష్టంగా ఆదేశించారు. కలెక్టర్ వెంట వ్యవసాయ సహకార సంఘం సీఈఓ వెంకట్ రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.





# భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, బాత్ రూంలు, లైబ్రరీ తదితర వాటిని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని,నాణ్యత లోపిస్తే అధికారులపై వేటు వేసేందుకు వెనుకాడేది లేదని కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ తదితర ఖర్చులన్నింటినీ 40 శాతం మేర పెంచిందని విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం పరచుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థితిలోకి రాణించాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల పైనే ఉంటుందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం నిర్వహణను ప్రతిరోజు అత్యంత బాధ్యతతో కూడిన వ్యవహారంగా భావించి, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వండి పెట్టాలన్నారు. మధ్యాహ్నం భోజనం ఉపాధ్యాయులందరూ పర్యవేక్షించాలని దుమ్ము, ధూళి లేని బియ్యం శుభ్రంగా కడిగి భోజనం వండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కందిపప్పు, కారం, మంచి నూనె ఇతర సామగ్రి నాణ్యత కలిగి ఉండాలన్నారు. కూరగాయలు, ఆకుకూరలు తాజాగా ఉండేలా చూడాలన్నారు. పరిశుభ్రమైన వంట గదిలో భోజనం చేసేలా చర్యలు తీసుకోవాలని, సురక్షిత త్రాగునీరు ఏర్పాటు చేసి భోజనానికి ముందు విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుక్కునేలా తగిన సూచనలు చేయాలన్నారు. పాఠశాలలో విద్యార్థులతో ప్రతిరోజు మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సంపక్తి భోజనం చేశారు, ఆయన వెంట తహసిల్దార్ ఇబ్రహీం, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితలు ఉన్నారు.



## పరిసరాల పరిశుభ్రత పాటించాలి : డీఎంహెచ్ఓ డా.కృష్ణ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** వర్షాకాలం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎంహెచ్ఓ డా.కృష్ణ పేర్కొన్నారు. గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి,మండల పరిధిలోని లింగంపల్లి,గుబ్బడిగుచ్చతండాలలో పర్యటించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా, చెత్తాచెదారం ఉండకుండా చూసుకోవాలని,ఈనెల 11వ,తేదీన నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని,మండల వైద్య అధికారి శ్రావణ్ కుమార్ కు తెలిపారు. మండలంలో108,102 అంబులెన్స్ పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ సుభాష్ చంద్రబోస్,మండల వైద్య సిబ్బంది శ్రీనివాస్,భవాని సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య ఈవీఎంల భద్రత
### కలెక్టర్ ఆదర్శ సురభి...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని ఈవీఎంలు భద్రపరిచిన గోదాము కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. గురువారం ఆర్డీవో కార్యాలయం వెనక ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ధనపు కలెక్టర్ రెవెన్యూ కీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి పరిశీలించారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా గోదాం వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల భద్రతా వ్యవస్థను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో గురువారం నెలవారి తనిఖీ లు చేసినట్లు వివిధ రాజకీయ వివరించారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల,
నారాయణపేట జిల్లా : కోస్గి, కోస్గి రూరల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757